యదార్థకథ

# దుర్బుద్ధి

◆ యర్నాగుల సుధాకరరావు ◆

జో ద్పూర్ జిల్లాలో క్రొత్తగా పెళ్లయిన అందమైన యువతి దారుణంగా చంపబడింది. హంతకుడు ఎవరైందీ తెలియలేదు. ఈ హత్య పోలీసు వర్గాల్లో సంచలనం కాగా, ప్రజల్లో భయాన్ని పెంచింది. ఒంటరిగా ఉన్న స్త్రీలకు ఇళ్లల్లో రక్షణ లేదు అని బాహాటంగా ప్రజల విమర్శించుకునే స్థితి ఏర్పడింది.

ఆ చంపబడింది పట్టణానికి నడి బొడ్డున చుట్టూ వున్న ఇళ్ళ మధ్యలో గల చక్కని భవంతిలో. ఇరుగుపొరుగు ఇళ్లున్నాయి. చిన్న కేక పెట్టినా విన్పిస్తుంది. పైగా చంపబడ్డ చాందినీకి ఇరుగుపొరుగు వారితో మంచి స్నేహం ఉంది. ఎవరి చెవికి శోకకుండా హత్య జరగడంపై ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపడుతున్నారు. నమ్మలేకపోతున్నారు.

ఆ రోజు ఆగష్టు 28వ తేది 1988

తెల్లవారుతుండగా చాందినీని నిద్ర లేపి న్యూస్ పేపర్ అడిగి తీరుకోవడం పక్కింటా విడకు అలవాటు. తనకు మొద్దు నిద్ర అని ఈ కారణంగా నేను లేస్తాను కనుక నన్ను లేపండి అని గతంలో చాందిని కొరింది. ఆ కోరిక ప్రకారం లేవడం అలవాటు అయ్యింది.

ఎంతగా తలుపు తట్టినా, కాలింగ్ బెల్ మ్రోగించినా, లోపల్నుంచి ఉలుకు పలుకు లేని కారణంగా పక్కింటావిడకు అనుమానం వేసి కిటికీ లోంచి చూడ ప్రయత్నించింది. వీలు కుదరలేదు. లోపల ఏమయి ఉంటుంది. చాందినీ ఒంటరిగా రాత్రి పడుకుంది. భర్త పొరుగూరుకి నిన్న ఉదయం వెళ్లాడు. ఒంటరిగా ఉన్న ఆమెకు ఏమయిన ప్రమాదం జరిగిందా? ఎంతగా తలుపులు తట్టినా, లోపల్నుంచి అమె గొంతు విన్పించడం లేదు. ఆమెలో అనుమానం ఉధృతం అయ్యింది.

ఈలోగా పొరుగిళ్ల వాళ్ళు రావడంతో వాళిమధ్య చాందిని విషయమై మరింత ఉత్సుకతను రేపింది. పెరటి ద్వారా చేరుకున్నారు అంతా. ఆ తలుపులు దగ్గరగా వేసున్నాయి. అంతే... వారిలో ఏదో అలజడి, భయం మొదలయ్యింది. లోపలికి ప్రవేశించారు. బెడ్‌రూమ్‌లో చాంధిని శవం దారుణంగా పడుంది. ఆమె గొంతు కోసి వేయబడి వుంది. రక్తంతో బెడ్‌షీట్ ఆమె చీర తడిసి పోయాయి. అర్ధనగ్నంగా ఉన్న వక్షోజాలు, తొడలు పంటి గాట్లతో, రక్తపు చారికలతో వికృతంగా కన్పిస్తున్నాయి. అమె శరీరంపై వస్తువులు అలానే ఉన్నాయి. మిగిలిన గదుల్లో వస్తువులు యధాతధంగా వున్నాయి.

క్షణాల్లో పోలీసులు రంగ ప్రవేశం చేసారు.

చాందినీ శవం పోస్టు మార్టమ్‌కు పంపారు. అమె భర్త హబీబ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న బ్యాంకుకు వెళ్లి అతడి గూర్చి ఎంక్వయిరీ చేసారు. ఏదో బ్యాంకు పని మీద గంగానగర్ వెళ్లినట్లు రెండ్రోజుల్లో రాగలడు అని చెప్పారు. అతనుండే ఎడ్రాసు తెలుసుకొని పోలీసులు ఫోన్‌లో విషయం చెప్పి పిలిపించారు.

మూడో రోజుకు హబీబ్ వచ్చాడు. అతడిని పోలీసులు ఫోన్‌లో పట్టేసరికి బాగా కాలాయపన జరగడం వలన మూడు రోజులు అయ్యింది. శవాన్ని మార్చురీలో చూసి గుండెలు బాదుకుని ఏడ్చాడు. అప్పటికే ఇరువైపులా బంధువులు వచ్చి ఉన్నారు. హబీబ్ రోదన చూసి ప్రతి ఒక్కరూ అయోమయంలో పడ్డారు. వివాహం అయిన ఏడాదికి భార్య పట్ల ఇంతటి అనురాగం పెంచుకున్న అతన్ని సముదాయించడంలో బంధువులు చాలా కష్టపడాల్సి వచ్చింది.

కేవలం చాందినీ ఒంటరిగా ఉండడం చూసి అమెను ఏ కామపిశాచో కబళించింది. ప్రతిఘటించడం వలనే చంపబడింది. అని పోలీసులు నిర్ధారించారు. పోస్టుమార్టమ్ రిపోర్టులో ఆమెను అనుభవించాకే చంపాడు. హంతకుడు అని నిర్ధారణ జరిగింది. పోలీసులు హంతకుడి కోసం వేట ప్రారంభించారు. హబీబ్‌ను చాలాకాలంగా ప్రశ్నించారు. తనకు ఎవరిపైన అనుమానం లేదు అని చెప్పిపిచ్చి వాడిలా రోదించసాగాడు.

★ ★ ★ ★ ★

నాలుగు నెలలు గడిచాయి.

హబీబ్ బంధువులు అందరూ వెనుక్కు పోయారు. చాందినీ తండ్రి హబీబ్‌ను కౌగిలించుకుని నీ వంటి భర్తను వదులుకుంది నా కూతురు. అల్లుడుగా నాకూ దూరం అవుతున్నావు. బాబూ... నీకు వయస్సు ఉంది. ఇలా శోకమూర్తిగా గడపకు. హాయిగా ఎవరినైనా పెళ్ళి చేసుకో... అని చెప్పి వెళ్ళిపోయాడు.

హబీబ్ ఒంటరిగా ఆ ఇంట్లో గడపసాగాడు. అతడికి బ్యాంకులో పని చేసే రోషన్‌బీతో ఆరు మాసాలుగా స్నేహం కుదిరింది. ఆమె క్రొత్తగా ట్రాన్స్‌ఫర్ మీద వచ్చింది. ఆమెకు భర్త చనిపోతే దొరికిన ఉద్యోగం. అయితే ఆమె డిగ్రీ చదవడం వలన క్యాషియర్‌కా గలిగింది. ఆమెకు ఇద్దరు పిల్లలు, కాన్వెంట్ చదివే వయస్సు. ఆమెకు ఇరవై ఆరు ఏళ్ళు వయస్సు చాలా అందంగా, పుష్టిగా బలంగా ఉంటుంది.

అమెకు ఒక సోదరి ఉంది. ఆమె పేరు షబీదా. ముద్దబంతి పూవు లాంటి అందగత్తె. చిన్న లోపం ఆమెలో ఉంది. అవిటి పాదం ఆమెకు తీరని ద్రోహం చేసింది. హబీబ్ మంచివాడు అని బ్యాంకులో సహ ఉద్యోగులు చెప్పడం అతని భార్య చంఫబడడం ఇవన్నీ రోషన్‌బీలో అతనిపై అనురాగం రోజురోజుకు పెరుగ సాగింది.

అప్పుడప్పుడు వెళ్తున్నట్లే ఓ రోజు రోషన్‌బీ ఇంటికి హబీబ్ వెళ్లాడు. అతడికి చాలా గౌరవంగా చూసారు అక్కచెల్లెల్లు. "ఈ రోజు మీ ఇద్దరికి ఒక విషయం చెప్పదలిచాను" అని వారి ముఖాలు చూసాడు. వారిలో ఉత్సుకత కన్పించింది.

"రోషన్‌బీ నీ సోదరి అవిటిది. ఆమెకు పెళ్ళి చేసుకోవడానికి ఎవరూ ముందుకు రారు. నాకెందుకో ఆమెకు తోడుగా బ్రతకాలని ఉంది. ఆమెకు భర్తను కావాలని నిర్ణయించుకున్నాను. మరి మీ అభిప్రాయం ఏమిటి" అని అడిగాడు.

రోషన్‌బీ అదిరి పడ్డట్టు అయ్యింది. తనను కోరుకుంటాడనుకుంది. ఆ వెంటనే మనస్సును అదుపు చేసుకుంది. తన అవిటి చెల్లెల్ని చేసుకుంటే తను సంతోషించాలి. దానికి ఒక దారి కలుగుతుందని క్షణాల్లో సంబరపడింది. షబీదా సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయ్యింది.

ఓ రోజు ఆ ఇంటికి తరుచూ వచ్చేవాడు హాబీబ్. వారి మధ్య స్నేహం రాను రాను పెరిగింది.

★ ★ ★ ★ ★

హాబీబ్ షబీదాల వివాహంకు సన్నాహాలు ప్రారంభించేందుకు రోషన్‌బీ ఒక సెలవు దినాన ఉదయాన్నే హాబీబ్ ఇంటికి వెళ్లింది. ఆమెను చూడగానే అతడు చాలా సంబరపడ్డాడు. అప్పటికే బాగా త్రాగి ఉన్నాడు. ఆ స్థితిలో అతన్ని చూసి తొలిసారిగా ఆశ్చర్యపడింది. తానెప్పుడు త్రాగనని చెప్పి ఉన్నాడు లోగడ.

కొద్దీ సేపు అవీ, ఇవీ మాట్లాడాక రోషన్‌బీకి దగ్గరకా వచ్చి ఆమెను కౌగిలించుకుని, ఎర్రటి పెదాలపై ముద్దెట్టాడు. దాంతో షాక్ తిందామె. ఆమెలో కోరికలు కాగుతున్నాయి. హాబీబ్ అంటే ప్రాణం. కానీ ఎందుకో ఈ రోజు అతడెన్ని తప్పులు చేస్తూ తన ముందు దోషి అవుతున్నట్లు ఫీలయ్యింది.

"ఏమిటిది?" అంటూ బలంగా నెట్టింది.

"రోషన్‌బీ... నువ్వు లేందే నేను బ్రతకను. నీవు చాలా అందగత్తెవు. నిన్ను పెళ్లి చేసుకుంటే చట్టం ఒప్పుకోదు. నీవు నీ భర్త ఉద్యోగంలో ఉన్నావు. అందుకే నీ అవిటి చెల్లెల్ని పెళ్ళి చేసుకుంటే ఆమెతో పిల్లలు కంటాను. నీతో నా ప్రేమ పంచుకుంటాను" అని బహు చక్కగా వివరించి చెప్పాడు.

రోషన్‌బీ ఆ మాటలకు అదిరిపడింది.

బాగా త్రాగి ఉన్నందున అతనిలో దాగిన నిజాలు ఒక్కొక్కటి వెలువడ సాగాయి. "తొలిసారిగా రోషన్ నిన్ను చూసాక పొందాలనుకున్నాను. అయితే నీవు అనుకోకుండా రెండు నెలల్లో నాకు మరింత చేరువయ్యావు. నీ ఇంటి విషయాలు చెప్పుకున్నావు. నీ చెల్లెలు షబీదాను చూసాను. ఆమెను చేసుకుంచే నీవు నాకు దక్కుతావు అని ఆశ పడ్డాను. అందుకే నా భార్య చాందినితో జీవించ లేకపోయాను. ఫలితంగా ఆమెను వదులుకున్నాను అని పొడిగా చెప్పి తన ప్రేమ వెల్లడించాడు.

రోషన్‌బీ ముచ్చెమటలు పోసింది. వీడు మంచితనం ముసుగులో దాగిన, నరరక్త పిశాచి అని గుర్తించింది. తెలివిగా తప్పించుకోవాలని "హాబీబ్ మళ్ళీ కలుస్తాను. నాకు ఈ మందు వాసన అంటె వాంతి అవుతుంది. నీకు మత్తు పెరిగాక నా ఇంటికి రా" అని చెప్పి వెళ్లిపోయింది.

★ ★ ★ ★ ★

హాబీబ్ ఉత్సాహంగా మరో రెండు పెగ్గులు వేసుకున్నాడు ఈలోగా తలుపులు తెరుచుకుంటూ పోలీసులు వచ్చారు. వారిని చూడగానే ఉలికిపడ్డాడు. ఠాణాకు తీసుకుపోయి వారి పద్ధతులు ప్రయోగించడంతో చక్కగా తాను చేసిన చాందిని హత్యను పూస గ్రుచ్చినట్లు వివరించాడు.

తనలో రోషన్‌బీని పొందాలన్న తలంపు




రావడంతో అమాయకురాలైన చాందినిని చంపాలన్న పథకం ఒకటి తయారయ్యింది. వర్షాలు పడ్తున్న వారం పైగా తను మూడు దినాలు గ్రామాంతరం వెళ్లాల్సి ఉంది. తను చేసే హత్యకు ఈ రెండు బాగా అనుకూలిస్తాయి అని నిర్ణయించుకున్నానని చెప్పాడు. పోలీసులు చెవులు రిక్కించారు.

ఉదయాన్నే క్యాంప్ వెళ్తున్నట్లు బయటికి వెళ్లిపోయి రాత్రి పన్నెండు తరువాత ఇంటికి వచ్చేసరికి బాగా వర్షం పడ్తోంది. కాలింగ్ బజ్జర్ నొక్కేసరికి నిద్ర లోంచి మేల్కొని ఎవరూ అని తలుపు సందులోంచి చూసింది. నన్ను చూడగానే తలుపు తెరిచింది. నేను లోపలికి వెళ్లి ఏదో చెప్పి ఆమెను చివరిసారిగా నా తనివి తీరా అనుభవించాను. మా బెడ్ ప్రక్కనే ఉన్న ట్రేలో ఆపిల్ కత్తిని అందుకున్నాను. కన్నులు మూసుకుని శరీరాన్ని నాకప్పగించిన చాందినిని మాత్రం జాలి చూపించకుండా కత్తి బలంగా ఆమె గొంతు లోంచి దించాను. అదే సమయంలో భయంకరంగా పిడుగుపడ్డ శబ్దం అయ్యింది. సర్రున కత్తి బలంగా వెలిక్కి తీసి ఆమె మానం దగ్గర స్థనాలపై చిన్న చిన్న గాయాలు చేసాను. ఆ పైన పళ్లతో కొరికి వేశాను. అప్పటికే ఆమెలో చలనం ఆగిపోయింది.


ఆ మరుక్షణం పెరటి ద్వారం గూడా వర్షంలో తడుసుకుంటూ రైల్వే స్టేషన్‌లో ట్రయిన్ ఎక్కి నిజంగా నేను వెళ్ళాల్సిన ఊరు వెళ్లిపోయాను అని వివరించాడు.

చాలా తెలివిగా చేసిన హత్యగా పోలీసులు రికార్డు చేసారు. హబీబ్ బంధువులు ఇరుగు పొరుగు వారు లోగడ అతనిపై చిన్నపాటి అనుమానం వ్యక్తం చేయలేదు. ఎంతో మంచివాడు అని చెప్పారు. అందుకే పోలీసులు దృష్టి అతడిపై లేకుండా పోయింది. హబీబ్ రోషన్‌బీని ఆమె చెల్లెల్ని మోసం చేసి ఇద్దరికి మొగుడై పోవాలని చాలా పెద్ద ఆశతో అనవసరంగా భార్యను చంపుకున్నాడు.



• మెజీషియన్ రమేష్ మర్రి •

## ◆ డబ్బెవరికి చేదు ◆



'ధనం మూలం మిధం జగత్'' డబ్బు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం, కావాలని చెప్పి డబ్బును ఎవరూ పడవేయరు. అనిచెప్పి, మీ మిత్రుల్లోంచి ఒకరిని పిలవండి. వారి చెతియొక్క రెండు వ్రేళ్ళ మధ్య ఒక రూపాయి నాణెమును పెట్టి, దానిని క్రింద పడవేయమనండి. కాని వారు ఎంతగా ప్రయత్నించినప్పటికి నాణాన్ని కింద వేయలేకపోతారు.

### రహస్యం

మీ మిత్రుడి యొక్క రెండు అరచేతులను ఒకదానికి ఒకటి గట్టిగా అదిమిపట్టి మొదటి బొమ్మలో చూపినట్లుగా పెట్టమని చెప్పండి.

వారి రెండు చేతుల యొక్క రెండు మధ్యవ్రేళ్ళను రెండవ బొమ్మలోచూపినట్లుగా లోపలికి మడవమని చెప్పండి. రెండు చేతులను ఒకదానికి ఒకటి గట్టిగా వత్తిపట్టి ఉంచమని చెప్పండి. ఇప్పుడు మీ మిత్రుని యొక్క రెండు చేతులను అదే స్థితిలో ఉంచమని చెప్పి, అతని రెండు చేతుల యొక్క మూడవ వేళ్ళ మధ్య ఒక రూపాయి నాణెమును ఇరికించండి. రెండు చేతులను ఏమాత్రముగా కదిలించకుండా నాణెమును క్రింద పడవేయమని చెప్పండి. కాని అతను ఎంత ప్రయత్నించినా క్రింద వేయలేకపోతాడు.

## ప్రేమాయణానికి ఫుల్‌స్టాప్



చిట్ట చివరకు మాలాసిన్హా కూతురు 'ప్రతిభ' సంగీత దర్శకుడు 'సదీప్‌'ల మధ్య చోటు చేసుకొన్న ప్రేమాయణం గత కొద్ది కాలంగా ఎంతో సంచలనంగా చెప్పుకొన్నా, ఇప్పుడది ముగింపు కొచ్చిందని అనిపిస్తోంది. ఆ ప్రేమలో ఇరుక్కొనేందుకు సదీప్ ఎంతో పశ్చాత్తాపడుతున్నాడట. ''ఇప్పటి నుంచి నా పని తప్పించి వేరే వ్యాపకం పెట్టుకోను. నాకు సంబంధించి ప్రతిభ చాప్టర్ ముగిసిపోయినట్లే!'' చెప్పాడు సదీప్. మాలాసిన్హా ఇప్పుడు గుండెలనిండా గాలి పీల్చుకొంటుందేమో!